# అవనిగడ్డలో 'ఆమె' కీలకం

- నియోజకవర్గంలో నమోదైన ఓట్లు వివరాలు
- 2,11,331 ఓటర్లకుగాను పోలైనవి 1,82,991 ఓట్లు
- పురుషులు 91,116 మంది, మహిళలు 91,867 మంది



అవనిగడ్డలో బారులు తీరిన మహిళా ఓటర్లు (ఫైల్)

**అవనిగడ్డ:** అవనిగడ్డ నియోజకవర్గంలో ఓటర్లు ఉత్సాహంగా ఓటు వేయడంతో భారీ పోలింగ్ నమోదైంది. నియోజకవర్గంలో అవనిగడ్డ నియోజకవర్గంలో మొత్తం 2,11,331 ఓట్లకుగాను 1,82,991 ఓట్లు పోలయ్యాయి. వీటిలో 91,116 మంది పురుషులు, 91,867 మహిళలు, 8 మంది ఇతరులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం ఆరు గంటలకే ఓటర్లు క్యూలో నిల్చున్నారు. నియోజకవర్గంలో మొత్తం మీద, మండలాల వారీగా పరిశీలించినా.. పురుషుల కంటే మహిళా ఓటర్లే ఎక్కువ మంది ఓటు వేశారు.

### అవనిగడ్డ మండలం

| గ్రామం | మొత్తం ఓటర్లు | మొత్తం పోలైన ఓట్లు | పోలైన పురుష ఓట్లు | పోలైన మహిళా ఓట్లు | శాతం |
|---|---|---|---|---|---|
| పులిగడ్డ | 2479 | 2189 | 1061 | 1128 | 8.30 |
| అవనిగడ్డ | 15310 | 12316 | 6025 | 6291 | 80.45 |
| బందలాయిచెరువు | 1106 | 946 | 461 | 485 | 85.53 |
| కొత్తపేట | 1419 | 1239 | 601 | 638 | 87.32 |
| ఎడ్లంక | 743 | 703 | 342 | 361 | 94.62 |
| దక్షిణ చిరువోలులంక | 1234 | 1103 | 549 | 554 | 89.34 |
| మోదుమూడి | 1458 | 1308 | 648 | 660 | 89.71 |
| రామచంద్రపురం | 1074 | 932 | 445 | 487 | 86.78 |
| రామకోటిపురం | 996 | 851 | 423 | 428 | 85.44 |
| అశ్వరావుపాలెం | 1798 | 1663 | 836 | 827 | 92.46 |
| గుడివాకవారిపాలెం | 322 | 304 | 136 | 168 | 94.41 |
| వేకనూరు | 3118 | 2727 | 1358 | 1369 | 87.46 |
| తుంగలవారిపాలెం | 749 | 702 | 358 | 344 | 93.72 |
| మొత్తం వివరాలు | 31806 | 26983 | 13243 | 13740 | 84.84 |

### ఘంటసాల

| గ్రామం | మొత్తం ఓటర్లు | మొత్తం పోలైన ఓట్లు | పోలైన పురుష ఓట్లు | పోలైన మహిళా ఓట్లు | శాతం |
|---|---|---|---|---|---|
| శ్రీకాకుళం | 3255 | 2854 | 1406 | 1448 | 87.69 |
| అచ్చెంపాలెం | 560 | 501 | 246 | 255 | 89.46 |
| పాపవినాశనం | 1705 | 1523 | 762 | 761 | 89.32 |
| గోగినేనిపాలెం | 420 | 387 | 198 | 189 | 92.14 |
| తెలుగురావుపాలెం | 933 | 830 | 391 | 439 | 88.96 |
| కొడాలి | 2485 | 2102 | 1032 | 1070 | 84.59 |
| తాడేపల్లి | 1367 | 1194 | 595 | 599 | 87.34 |
| కొత్తపల్లి | 808 | 697 | 338 | 359 | 86.28 |
| ఘంటసాల | 6858 | 5451 | 2666 | 2875 | 79.43 |
| ఘంటసాలపాలెం | 1278 | 1135 | 553 | 582 | 88.81 |
| వి రుద్రవరం | 703 | 645 | 318 | 327 | 91.75 |
| చిలకలపూడి | 750 | 663 | 328 | 335 | 88.05 |
| మల్లంపల్లి | 1572 | 1289 | 678 | 611 | 81.99 |
| చిలకలపూడి | 1033 | 908 | 453 | 455 | 87.71 |
| వేములపల్లి | 813 | 724 | 363 | 361 | 89.09 |
| చిట్టూర్పు | 2014 | 1773 | 892 | 881 | 88.03 |
| దేవరకోట | 1240 | 1108 | 558 | 550 | 89.35 |
| దాలిపర్రు | 1121 | 986 | 462 | 524 | 87.95 |
| చిట్టూరు | 826 | 746 | 376 | 370 | 90.31 |
| పూషడం | 826 | 720 | 359 | 361 | 87.17 |
| యండకుదురు | 989 | 895 | 433 | 462 | 90.50 |
| లంకపల్లి | 1941 | 1664 | 827 | 837 | 85.72 |
| మొత్తం వివరాలు | 33,399 | 28,885 | 14,234 | 14,651 | 86.48 |

### కోడూరు మండలం

| గ్రామం | మొత్తం ఓటర్లు | మొత్తం పోలైన ఓట్లు | పోలైన పురుష ఓట్లు | పోలైన మహిళా ఓట్లు | శాతం |
|---|---|---|---|---|---|
| మాచవరం | 1279 | 1178 | 609 | 569 | 92.10 |
| విశ్వనాథపల్లి | 2439 | 2180 | 1099 | 1081 | 89.38 |
| వి కొత్తపాలెం | 1901 | 1640 | 801 | 839 | 86.27 |
| కుమ్మరిపాలెం | 668 | 619 | 316 | 303 | 92.66 |
| పిట్టల్లంక | 1180 | 1060 | 536 | 524 | 89.83 |
| బడేవారిపాలెం | 1062 | 934 | 504 | 430 | 87.95 |
| సాలెంపాలెం | 1424 | 1212 | 635 | 577 | 85.11 |
| వేణుగోపాలపురం | 708 | 620 | 330 | 290 | 87.57 |
| కోడూరు | 8871 | 7274 | 3596 | 3678 | 81.89 |
| నరసింహపురం | 763 | 614 | 319 | 295 | 80.47 |
| ఇస్మాయేల్‌బేగ్‌పేట | 1806 | 1574 | 781 | 793 | 87.15 |
| లింగారెడ్డిపాలెం | 1299 | 1138 | 584 | 554 | 87.60 |
| నక్కవానిదారి | 692 | 632 | 304 | 328 | 91.33 |
| జరుగువానిపాలెం | 1094 | 1015 | 536 | 479 | 92.78 |
| చినగుడుమోటు | 341 | 290 | 147 | 143 | 85.04 |
| పెదగుడుమోటు | 580 | 491 | 244 | 247 | 84.66 |
| జయపురం | 502 | 421 | 220 | 201 | 83.66 |
| మందపాకల | 2204 | 1984 | 1000 | 981 | 90.01 |
| పోటుమీద | 1401 | 1231 | 614 | 617 | 87.87 |
| చింతకోళ్ల | 204 | 186 | 96 | 90 | 91.18 |
| రామకృష్ణాపురం | 1319 | 1173 | 576 | 597 | 88.93 |
| ఊటగుండం | 712 | 618 | 329 | 289 | 86.80 |
| ఉల్లిపాలెం | 2840 | 2461 | 1221 | 1240 | 86.65 |
| హంసలదీవి | 444 | 395 | 198 | 197 | 88.96 |
| పాలకాయతిప్ప | 539 | 512 | 260 | 252 | 94.99 |
| మొత్తం వివరాలు | 36272 | 31449 | 15885 | 15594 | 86.70 |

### మోపిదేవి

| గ్రామం | మొత్తం ఓటర్లు | మొత్తం పోలైన ఓట్లు | పోలైన పురుష ఓట్లు | పోలైన మహిళా ఓట్లు | శాతం |
|---|---|---|---|---|---|
| పెదప్రోలు | 3009 | 2622 | 1280 | 1342 | 87.13 |
| కప్తానుపాలెం | 937 | 811 | 404 | 407 | 86.55 |
| కొక్కిలిగడ్డ | 1218 | 1063 | 521 | 542 | 87.27 |
| కె కొత్తపాలెం | 2499 | 2229 | 1153 | 1273 | 89.20 |
| ఉత్తరపాలెం | 300 | 277 | 140 | 137 | 92.33 |
| బొబ్బర్లంక | 648 | 553 | 279 | 274 | 85.34 |
| మోపిదేవి | 3903 | 3351 | 1632 | 1728 | 85.85 |
| రావివారిపాలెం | 824 | 703 | 335 | 368 | 85.32 |
| బోడగుంట | 1004 | 896 | 450 | 446 | 89.24 |
| అన్నవరం | 647 | 600 | 290 | 310 | 92.74 |
| వెంకటాపురం | 1099 | 982 | 485 | 497 | 89.35 |
| మెరకనపల్లి | 1029 | 901 | 481 | 420 | 87.56 |
| టేకుపల్లి | 314 | 264 | 126 | 138 | 84.08 |
| చిరువోలు | 400 | 362 | 182 | 180 | 90.50 |
| నాగాయతిప్ప | 1372 | 1261 | 641 | 620 | 91.90 |
| మోపిదేవిలంక | 530 | 478 | 237 | 241 | 90.19 |
| కోసూరివారిపాలెం | 1827 | 1691 | 838 | 853 | 92.55 |
| ఉత్తర చిరువోలులంక | 1192 | 1086 | 517 | 569 | 91.11 |
| మేళ్ళమర్తిలంక | 459 | 421 | 209 | 212 | 91.72 |
| పెదకళ్ళేపల్లి | 5365 | 4754 | 2391 | 2363 | 88.61 |
| అయోధ్య | 214 | 186 | 93 | 93 | 86.92 |
| మొత్తం వివరాలు | 28790 | 25551 | 12675 | 12876 | 88.75 |

### నాగాయలంక మండలం

| గ్రామం | మొత్తం ఓటర్లు | మొత్తం పోలైన ఓట్లు | పోలైన పురుష ఓట్లు | పోలైన మహిళా ఓట్లు | శాతం |
|---|---|---|---|---|---|
| నాగాయలంక | 6898 | 5483 | 2767 | 2716 | 79.84 |
| నంగేగడ | 1770 | 1583 | 771 | 812 | 89.44 |
| వక్కపట్లవారిపాలెం | 1128 | 1023 | 524 | 499 | 90.69 |
| భావదేవరపల్లి | 3630 | 2327 | 1165 | 1162 | 64.10 |
| చోడవరం | 977 | 943 | 486 | 457 | 96.52 |
| టి కొత్తపాలెం | 1456 | 1312 | 659 | 653 | 90.10 |
| మర్రిపాలెం | 1261 | 1104 | 543 | 561 | 87.54 |
| రేమాలవారిపాలెం | 1086 | 1010 | 506 | 504 | 93.00 |
| పెదపాలెం | 1120 | 1020 | 513 | 507 | 91.07 |
| తలగడదీవి | 1033 | 925 | 502 | 423 | 89.55 |
| కమ్మనమోల | 1145 | 991 | 521 | 470 | 86.55 |
| సంగమేశ్వరం | 1371 | 1267 | 661 | 606 | 92.41 |
| పాత ఉపకాలి | 634 | 604 | 317 | 287 | 95.27 |
| నాలి | 1051 | 941 | 470 | 471 | 89.28 |
| గణపేశ్వరం | 591 | 536 | 274 | 312 | 90.69 |
| బర్రంకుల | 809 | 686 | 374 | 312 | 84.80 |
| దిండి | 890 | 819 | 415 | 404 | 92.02 |
| సొర్లగొంది | 1621 | 1484 | 743 | 741 | 91.54 |
| పర్రచివర | 2512 | 2238 | 1116 | 1122 | 89.09 |
| దీనదయాల్‌పురం | 619 | 561 | 293 | 268 | 90.63 |
| ఏటిమొగ | 1630 | 1444 | 726 | 718 | 88.59 |
| పెదకమ్మవారిపాలెం | 625 | 541 | 288 | 253 | 86.56 |
| గుల్లలమోద | 1594 | 1443 | 1154 | 1092 | 90.52 |
| ఎదురుమొండి | 2187 | 1901 | 518 | 538 | 87.42 |
| నాచుగుంట | 1009 | 918 | 476 | 442 | 90.98 |
| ఈలచెట్లదిబ్బ | 975 | 862 | 454 | 408 | 88.41 |
| కృష్ణాపురం | 579 | 501 | 258 | 243 | 86.53 |
| మొత్తం వివరాలు | 39232 | 34467 | 17536 | 16931 | 87.85 |

### చల్లపల్లి

| గ్రామం | మొత్తం ఓటర్లు | మొత్తం పోలైన ఓట్లు | పోలైన పురుష ఓట్లు | పోలైన మహిళా ఓట్లు | శాతం |
|---|---|---|---|---|---|
| వెలివోలు | 1243 | 1152 | 549 | 603 | 93.67 |
| పురిటిగడ్డ | 1480 | 1262 | 626 | 636 | 85.27 |
| నిమ్మగడ్డ | 648 | 582 | 275 | 307 | 89.81 |
| నడకుదురు | 1758 | 1558 | 777 | 757 | 84.86 |
| రాముడుపాలెం | 642 | 553 | 284 | 269 | 88.62 |
| ఆముదార్లంక | 837 | 729 | 376 | 353 | 87.10 |
| యార్లగడ్డ | 1364 | 1223 | 633 | 590 | 89.66 |
| పాగోలు | 2479 | 2186 | 1138 | 1048 | 88.18 |
| వక్కలగడ్డ | 2291 | 1955 | 907 | 1048 | 85.33 |
| చల్లపల్లి | 13196 | 10451 | 5084 | 5600 | 79.19 |
| రామానగరం | 5061 | 4079 | 1998 | 2080 | 80.59 |
| లక్ష్మీపురం | 2693 | 2160 | 1075 | 1079 | 80.20 |
| పుచ్చగడ్డ | 1097 | 909 | 455 | 454 | 82.86 |
| నూకలవారిపాలెం | 432 | 361 | 175 | 186 | 83.56 |
| చింతలమడ | 997 | 866 | 438 | 428 | 86.86 |
| మంగళాపురం | 3288 | 2804 | 1414 | 1390 | 85.27 |
| మాజేరు | 2417 | 2051 | 986 | 1065 | 84.85 |
| పాతమాజేరు | 990 | 805 | 390 | 415 | 88.56 |
| మొత్తం వివరాలు | 42832 | 35645 | 17570 | 18075 | 83.24 |

## క్లుప్తంగా

### పరిసరాల పరిశుభ్రతతో అంటువ్యాధులు దూరం



**కోనేరుసెంటర్:** అంటువ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని చిన్నాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లాస్య హారిక తెలిపారు. మండల పరిధిలోని చిన్నాపురం వైద్య సిబ్బంది గురువారం గ్రామాల్లో డెంగ్యూపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారిని మాట్లాడుతూ దోమ కాటుతో డెంగ్యూ వ్యాధి ప్రబలుతుందన్నారు. పరిసర ప్రాంతాల్లో మురుగు నిల్వ లేకుండా, దోమలు వృద్ధిచెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డెంగ్యూపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ హెచ్ఈ ఓ పరమేశ్వరరావు, చిన్నాపురం పీహెచ్‌సీ సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

### రేపటి నుంచి గంగానమ్మ జాతర



**నాగాయలంక:** గ్రామంలో కొలువైన తలశిల వంశీయుల ఇలవేల్పు గంగానమ్మ తల్లి ఆలయంలో 22వ వార్షిక జాతర మహోత్సవం 18, 19 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు తలశిల శివరామకృష్ణ గురువారం తెలిపారు. 18న వేకువజామున 4గంటలకు అమ్మవారికి అభిషేకాలు, 8గంటలకు తలశిలవారి ఆడపడుచులతో పసుపు–కుంకుమ, సారె సమర్పణ, 9గంటలకు అమ్మవారికి కృష్ణా నదిలో అవభృథ స్నానం తర్వాత జల్దిలో ఉంచుతారు. రాత్రికి గ్రామోత్సవం అనంతరం 19న ఆదివారం ఉదయం 7గంటలకు గుడి ప్రాంగణంలోని పోతురాజు స్వామికి నైవేద్యం, అమ్మవారికి పొంగళ్ల సమర్పణ, అన్న సమారాధన కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు.

### ప్రశాంతంగా ఈఏపీసెట్



**పెడన:** మండలంలోని నందమూరు శ్రీవాసవి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం జరిగిన ఈఏపీసెట్ ప్రశాంతంగా జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ బీఎస్ఎస్ రెడ్డి తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం12 గంటలకు వరకు జరిగిన మొదటి సెషన్స్‌లో 91 మందికి 85 మంది హాజరయ్యారని, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరిగిన రెండో సెషన్‌లో 90 మందికి 84 మంది హాజరయ్యారని వివరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా జరిగిందని ఆయన పేర్కొన్నారు.

### వాసవీమాతకు ప్రత్యేక పూజలు



**పెడన:** పట్టణంలోని శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయంలో గురువారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యాన ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో నిర్వహించిన మహా కుంభాభిషేకం కార్యక్రమం పూర్తై 41 రోజులైన సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీవాసవి క్షేత్రంలో గోపూజ, గణపతి పూజ, పంచగవ్యం, మండపారాధన, శ్రీవాసవి మాతకు 21 ద్రవ్యాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు, శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి హోమం తదితర పూజ కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు డాక్టర్ కొల్లూరి సత్యనారాయణ(చిన్నా) మంజులత దంపతులతో పాటు కుమార్తె ప్రేమాన్వితలతో శ్రీవాసవి క్షేత్రం ప్రధాన అర్చకుడు స్వర్ణ సాయిబాబు ఆరుగురు రుత్విక్కులతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణ శ్రీవాసవి మహిళా మండలి వారు లలిత పారాయణం చదివి వినిపించారు. పెడన పట్టణ ప్రాంత ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీవాసవి మాతను దర్శించుకున్నారు. కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు రాజా, శ్రీనివాస్ గుప్తా, నాగు, శ్యాంప్రసాద్, భాస్కర్, శ్రీవాసవి మహిళా మండలి నాయకురాళ్లు మంజులత, లక్ష్మీతాయారు, విజయదుర్గ, సుమన, పద్మ, అపర్ణ, సుందరి, లక్ష్మి పాల్గొన్నారు.

### వృద్ధులకు అన్నసమారాధన

**గుడివాడటౌన్:** ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ సేవా కార్యక్రమాలలో భాగంగా స్థానిక బేతవోలు శాంతి వృద్ధుల ఆశ్రమంలో గురువారం అన్నసమారాధన జరిగింది. క్లబ్ సభ్యుడు చందన వేణునాయుడు వితరణతో ఈ సేవా కార్యక్రమం నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షుడు మెరుగుమాల శివరామకృష్ణ తెలిపారు.

## క్షయ నివారణకు టీకాలు



ఘంటసాలపాలెం ఆరోగ్య ఉపకేంద్రంలో టీకా వేస్తున్న ఏఎన్‌ఎం సునీత, డాక్టర్ నిఖిత ప్రసాద్

**ఘంటసాలపాలెం(ఘంటసాల):** క్షయ వాయ వ్యాధి నివారణకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న బీసీజీ టీకా వేసే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఘంటసాలపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ యు.నిఖితా ప్రసాద్ అన్నారు. ఏపీలో 2025 నాటికి టీబీ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో టీబీ నివారణ టీకా కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టారు. ఘంటసాలపాలెం సచివాలయం పరిధిలోని ఆరోగ్య ఉపకేంద్రంలో గురువారం బీసీజీ టీకా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ 18 ఏళ్ల పైబడి ఐదేళ్ల క్రితం టీబీ మందులు వాడిన వారికి, టీబీ వ్యాధిగ్రస్తులతో నివసిస్తున్నవారికి, 60 సంవత్సరాలు దాటిన వారికి, షుగర్ వ్యాధిగ్రస్తులకు, పొగతాగే వారికి, బాడీ మాస్ ఇండెక్స్ 18 కంటే (బరువు) తక్కువ ఉన్న వారికి ఈ టీకాలు వేస్తారని తెలిపారు. టీకాలను ప్రతి గురువారం మూడు నెలల పాటు ఆరోగ్య ఉపకేంద్రంలో వేస్తారని చెప్పారు. ఘంటసాలపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఘంటసాలపాలెం, మల్లంపల్లి, లంకపల్లి, యండకుదురు సచివాలయాల పరిధిలో 172 మందికి టీబీ నివారణ టీకాలు వేసినట్లు డాక్టర్ నిఖితా ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో పీబీ భాస్కరరావు, సచివాలయాల ఏఎన్‌ఎంలు జి.సునీత, కె.జ్యోతిర్లత, జె.నాగరోజా, కె.లత, పి.జయశ్రీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

**కోడూరు:** మండలంలోని పిట్టల్లంక పీహెచ్‌సీ సబ్ సెంటర్ వద్ద వృద్ధులకు క్షయ వ్యాధి నివారణ టీకాను సిబ్బంది అందించారు. 60 ఏళ్లు పైబడిన 20 మంది వృద్ధులకు బీసీజీ టీకాలు వేసినట్లు వైద్యాధికారి వివేక్ చెప్పారు. క్షయ వ్యాధి నివారణకు టీకాలు దోహదపడతాయన్నారు. అన్ని సబ్ సెంటర్ల పరిధిలో టీకాలు అందిస్తామని వైద్యాధికారి చెప్పారు. హెచ్‌వీ రత్న, ఏఎన్‌ఎం సౌజన్య, ఎంఎల్‌హెచ్‌పీ ఎస్.ప్రవల్లిక, హెల్త్ అసిస్టెంట్ హరిబాబు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## వర్షంతో ఉపశమనం

**కోడూరు:** భానుడి భగభగలతో అల్లాడుతున్న ప్రజానీకం అకాల వర్షంతో ఉపశమనం పొందారు. గురువారం వేకువజామున నుంచి సాయంత్రం వరకు ఆకాశం మేఘావృతమై కనిపించింది. కోడూరు, చుట్టూ పక్కల గ్రామాల్లో ఉదయం, మధ్యాహ్నం వేళల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. సాయంత్రం కారుమబ్బులు కమ్ముకొని చీకట్లు అలముకున్నాయి. రెండు నెలల నుంచి ఎండ వేడితో అల్లాడుతున్న ప్రజలకు ఈ వర్షం కొంత ఊరట కలిగించింది.

**మచిలీపట్నంటౌన్:** అల్పపీడన ద్రోణి కారణంగా వాతావరణం చల్లబడింది. గురువారం ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై కనిపించింది. ఉదయం నుంచి తేలికపాటి జల్లులు కురియటంతో నగరవాసులు ఆహ్లాదాన్ని ఆస్వాదించారు. సాయంత్రం కూడా చిరుజల్లులు పడ్డాయి. వాతావరణం చల్లబడింది. వాతావరణం చల్లబడటంతో వృద్ధులు, పిల్లలు ఉపశమనం పొందారు.



కోడూరులో కమ్ముకున్న కారుమబ్బులు



మచిలీపట్నంలో ఇలా..

## ఘనంగా గోకర్ణేశ్వరుడి కల్యాణోత్సవాలు

**కోడూరు:** దివిసీమలో ప్రసిద్ధిగాంచిన లింగారెడ్డిపాలెంలోని బాలాత్రిపుర సుందరీ సమేత గోకర్ణేశ్వరస్వామి కల్యాణోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. వేదపండితుల మంత్రోచ్చరణలు, మేళతాళాల నడుమ ఉదయం గోకర్ణేశ్వరుడిని పెండ్లికుమారుడిగా అలంకరించారు. ముందుగా విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, త్రిశూలపూజ, వాస్తుపూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం ధ్వజారోహణ జరిగింది. రాజ్యలక్ష్మి అమ్మవారిని పెండ్లికుమార్తెగా అలంకరించారు. కల్యాణోత్సవాలను పురస్కరించుకొని గోకర్ణేశ్వరుడి లింగాకారుడికి పంచామృతాభిషేకాలను కనులపండువగా నిర్వహించారు. గ్రామానికి చెందిన భక్తబృందాల సభ్యులు శివనామ సంకీర్తనలు ఆలపించారు. శుక్రవారం ప్రత్యేక హోమాలు, రాజ్యలక్ష్మి అమ్మవారికి సామూహిక కుంకుమార్చన, 18న రాత్రికి స్వామివారి కల్యాణాన్ని నిర్వహించనున్నట్టు ఆలయ ఈఓ సుధాకరరావు తెలిపారు.



పెళ్లి కుమారుడు, పెళ్లి కుమార్తె అలంకారంలో గోకర్ణేశ్వరుడు, రాజ్యలక్ష్మి అమ్మవారు

## 19 నుంచి భావన్నారాయణుని కల్యాణోత్సవాలు

**భావదేవరపల్లి(నాగాయలంక):** మండలంలో అత్యంత ప్రాచీన చారిత్రక ప్రసిద్ధి అయిన శ్రీదేవి భూదేవి శ్రీరాజ్యలక్ష్మి సమేత శ్రీభావన్నారాయణస్వామి కల్యాణ మహోత్సవాలు 19 నుంచి 24వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ వంశపారంపర్య ధర్మకర్త భోగాది విశ్వేశ్వరరావు గురువారం చెప్పారు. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు 19న ఉదయం స్వామివారిని పెండ్లికుమారుడు, అమ్మవార్లను పెండ్లికుమార్తెలుగా చేస్తారు. సాయంత్రం విష్వక్సేనారాధన, ముత్యం గ్రహణం, అంకురార్పణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. 20వ తేదీన హోమాలు, ధ్వజారోహణ, అగ్నిప్రతిష్ఠ 21వతేదీ త్రయోదశి రోజున నిత్యహోమం, బలిహరణ, రాత్రికి జగజ్యోతి, 22న రాత్రి 7గంటలకు ఎదుర్కోలు ఉత్సవం అనంతరం 8గంటలకు కల్యాణ మహోత్సవం జరుగుతుందన్నారు. 23వ తేదీ పౌర్ణమి రోజు రథోత్సవం, మహా అన్నసమారాధన నిర్వహిస్తారు. 24న ద్వాదశ ప్రదక్షిణలు, పవళింపు సేవతో ఉత్సవాలు ముగుస్తాయి. 20వ తేదీ రాత్రి అవనిగడ్డలోని అర్చన నృత్యాలయం కూచిపూడి నృత్య ప్రదర్శన ఉంటాయని ఆయన వివరించారు.

### ఆలయ విశిష్టత

దివిసీమలో ఏకైక శ్రీభావన్నారాయణస్వామి ఆలయం ఇదే. స్వామి మహిమలు తెలుసుకున్న తానీషా ప్రభువు కొలువులోని మంత్రులు అక్కన్న, మాదన్న స్వామివారి ధూప,దీప నైవేద్యాల కోసం 45ఎకరాలు భూమి ఆలయానికి రాసి ఇవ్వగా, అప్పటి ఆలయ ధర్మకర్తభోగాది కేశవరావు పూర్వీకులు మరో 17ఎకరాల భూమిని ఆలయ సంరక్షణార్థం దానం చేసినట్లు పేర్కొంటారు. ఏటా వైశాఖ శుద్ధ పౌర్ణమి రోజున పంచాహ్నిక దీక్షలో భోగాది వంశీయులతో స్వామివారి కల్యాణ మహోత్సవాలు నిర్వహిస్తారు.

### దాడి కేసు నమోదు

**పెనమలూరు:** పెనమలూరు గ్రామంలో వ్యక్తిపై మరో వ్యక్తి దాడి చేయడంతో పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. గ్రామంలో హైస్కూల్ సమీపంలో ఉంటున్న అవిర్నేని శివనాగేశ్వరరావు తన ఇంటి ముందు ఉన్న సమయంలో ఎదురింట్లో ఉండే టి.ఫణీంద్ర మద్యం సేవించి వచ్చి అకారణంగా శివనాగేశ్వరరావుతో తగాదాపడి దాడి చేశాడు. ఘటన పై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

### బంటుమిల్లిలో 89 శాతం పోలింగ్

**బంటుమిల్లి:** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మండల పరిధిలో 89 శాతం మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. 21 గ్రామ పంచాయతీల్లో ఉన్న 36,633 మందికి 32,661 మంది ఓటర్లు 45 పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ముంజులూరు గ్రామంలో 1,472 మందికి 1,372 మంది.. ఓట్లు వేయడంలో ఉత్సాహం చూపడంతో అత్యధికంగా 93 శాతం పోలింగ్ నమోదైంది. అత్యధిక ఓటర్లు ఉన్న పెదతుమ్మిడి, ములపర్రు గ్రామాల్లో దాదాపు 84 శాతం పోలింగ్‌తో తక్కువగా నమోదైన జాబితాలో ఉన్నాయి.

### సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు

**గూడూరు:** మండల పరిధిలో రైతుభరోసా కేంద్రాల్లో 50 శాతం సబ్సిడీపై పచ్చి రొట్ట విత్తనాలు విక్రయానికి ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి జీవీ శివప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖరీఫ్ మొదలుకు ముందే వరి పండించే భూముల్లో పచ్చి రొట్ట విత్తనాలు సాగు చేసి కలియ దున్నడంతో భూమిలో సేంద్రియ పదార్థాలు తయారై ఎరువుల వాడకం తగ్గుతుందని రైతులు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. జీలుగ, జనుము 10 కేజీల బ్యాగ్ రూ.440, పిల్లి పెసర 10 కేజీల బ్యాగ్ రూ.670గా ధర నిర్ణయించామని తెలిపారు. ఎకరానికి 10 కేజీల చొప్పున 5 ఎకరాల వరకు ఇస్తారని వివరించారు. రైతులు తమతో పాటు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో రైతుభరోసా కేంద్రంలోని వ్యవసాయశాఖ సిబ్బందిని సంప్రదించాల్సిందిగా సూచించారు.

### రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**కె.కొత్తపాలెం(మోపిదేవి):** కె.కొత్తపాలెం ఎస్సీకాలనీ వద్ద కృష్ణా కరకట్టపై గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలవ్వగా అవనిగడ్డ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సేకరించిన వివరాల ప్రకారం లంకపల్లికి చెందిన షేక్ నాగూర్ మీరా, రామానగర్ గ్రామానికి చెందిన కొల్లూరి భాగ్యరాజు ఇద్దరూ ఒకే ద్విచక్రవాహనంపై అవనిగడ్డ వైపు నుంచి లంకపల్లికి వెళుతూ స్పీడ్ బ్రేకర్ వద్ద స్కిడ్ అయి రోడ్డుపై పడిపోయారు. వారిద్దరికీ తీవ్రగాయాలు కావడంతో సమాచారం అందుకున్న మోపిదేవికి చెందిన 108 సిబ్బంది పైలట్ చంద్, ఈఎండీ సీహెచ్ వెంకట నరసయ్య వెంటనే ఘటనా స్థలికి చేరుకుని ప్రథమ చికిత్స అందించారు. సమీపంలోని అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

### చర్చి ప్రారంభం



**కృత్తివెన్ను:** దేవుడిని ఆరాధిస్తే దేవుడు తప్పకుండా ఆలకిస్తాడని పాస్టర్ పరిశుద్ధ రాజు అన్నారు. మండలంలోని గరిసిపూడి పంచాయతీ దోమనగుంది గ్రామంలో అభిషక్తుని గాస్పల్ మినిస్ట్రీస్ పాస్టర్ రేవు ఇర్మియ ఆధ్వర్యంలో గురువారం చర్చిని ప్రారంభించారు. పాస్టర్ పరిశుద్ధరాజు, రెవరెండ్ బీవీ డానియల్ రాజ్, పాస్టర్ జేమ్స్ పాల్గొని మందిరాన్ని ప్రారంభించారు. అనంతరం దైవ సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో కృత్తివెన్ను, బంటుమిల్లి, కలిదిండి, భీమవరం, నరసాపురం మండలాల నుంచి పెద్ద ఎత్తున పాస్టర్లు, విశ్వాసులు, గ్రామస్తులు, సంఘ పెద్దలు సంఘ విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

### కృష్ణాతీరంలో నేడు ఆరాధనోత్సవం



**నాగాయలంక:** స్థానిక కృష్ణానది తీరంలోని శ్రీవిశ్వేశ్వరస్వామి సహిత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో 18వ వార్షిక వేడుకగా 331వ ఆరాధనోత్సవం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ భవిరి సుధాకర్, అర్చకుడు మహేశ్వరపు శ్రీనివాసగాంధీ గురువారం తెలిపారు. ఈసందర్భంగా గణపతి హోమం, స్వామి ఆరాధనోత్సవ విశేష పూజ జరుపుతారు. ఆలయకమిటీ, దాతల సహకారంతో ఆరాధన ఉత్సవంలో అన్న సంతర్పణ నిర్వహిస్తామని పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.